


**అధ్యక్షులు**
**హెన్రీ బి. ఐరింగ్ చే**
ప్రథమ అధ్యక్షత్వములో
మొదటి సలహాదారులు

# గుర్తించండి, గుర్తుంచుకోండి, మరియు కృతజ్ఞత తెలపండి

ఆయన నుండి మనము పొందు ఏ దీవెనలకైనా ఆయనకు కృతజ్ఞతలను తెలపాలని దేవుడు అడుగుచున్నారు. దేవునికి హృదయము యొక్క వరముగా మన కృతజ్ఞతను తెలిపే ఉద్దేశము లేకుండా అవే మాటలను పలుమార్లు చెప్పుచూ, మన కృతజ్ఞతగల ప్రార్థనలు యాంత్రికంగా మారుట మనకు సులభమగును. మనము "ఆత్మ యందు. . . కృతజ్ఞతలను తెలపాలి" (సి మరియు ని 46:32) ఆవిధంగా మనము దేవుడు మనకిచ్చిన దాని కొరకు నిజమైన కృతజ్ఞతను భావించగలము.

దేవుడు మన కొరకు చేసిన సమస్తములో ఒక భాగమును కూడ మనము ఎలా గుర్తుంచుకొనగలము? పరిశుద్ధాత్మ వరము ద్వారా వచ్చు జ్ఞాపక వరము గురించి రక్షకుడు మనకు బోధించిన దానిని అపొస్తలుడైన యోహాను వ్రాసెను. "ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును" (యోహాను 14:26).

దేవుడు మనకు బోధించిన వాటి యొక్క జ్ఞాపకాలను పరిశుద్ధాత్మ తిరిగి తెచ్చును. దేవుడు మనకు బోధించు విధానములలో ఒకటి ఆయన దీవెనలతో బోధించుట; కాబట్టి, విశ్వాసమును సాధన చేయుటకు మనము ఎన్నుకొనిన యెడల, దేవుని యొక్క దయను పరిశుద్ధాత్మ మనకు గుర్తు చేయును.

మీరు దానిని ఈరోజు ప్రార్థనలో పరీక్షించవచ్చు. "మీ దేవుడైన ప్రభువుకు అన్ని విషయములందు మీరు కృతజ్ఞతను తెలుపువలెను" (సి మరియు ని 59:7) అను ఆజ్ఞను మీరు పాటించవచ్చు.

ప్రార్థన దానిని చేయుటకు సమయాన్ని కల్పిస్తుందని అధ్యక్షులు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ (1899–1994) సూచించారు. ఆయన ఇలా అన్నారు: "కడవరి దిన పరిశుద్ధులను దోషులుగా చేయు గొప్ప పాపములలో ఒకటి కృతఘ్నత అను పాపము. మనలో అధికులు అది గొప్ప పాపముగా అనుకొనుటలేదని నేను భావిస్తున్నాను. ప్రభువుతో మన ప్రార్థనలు మరియు మన మనవులందు అదనపు దీవెనల కొరకు అడుగు గొప్ప వైఖరి మనకున్నది. కాని కొన్నిసార్లు ఇదివరకే పొందిన దీవెనల కొరకు కృతజ్ఞతను మరియు ధన్యవాదములను తెలుపుటకు మన ప్రార్థనలను మనము ఎక్కువగా సమర్పించవలసిన అవసరమున్నదని నేను భావిస్తున్నాను. మనము చాలా సంతోషిస్తాము, అని ప్రవక్త జోసెఫ్ ఒకసారి చెప్పారు."[1]

ఈరోజు పరిశుద్ధాత్మతో మీరు అటువంటి అనుభవము కలిగియుండవచ్చు. మీరు ఏకాంత ప్రార్థనను కృతజ్ఞతలతో ప్రారంభించవచ్చు. మీరు మీ దీవెనలను లెక్కించుట ప్రారంభించవచ్చు, తరువాత ఒక క్షణం నిదానించవచ్చు. మీరు విశ్వాసమును సాధన చేసిన యెడల, పరిశుద్ధాత్మ వరముతో, ఇతర దీవెనల జ్ఞాపకాలు మీ మనస్సులోనికి ప్రవహించుటను మీరు కనుగొంటారు. వాటిలో ప్రతిఒక్కటి కొరకు మీరు కృతజ్ఞతను తెలుపుట ప్రారంభించిన యెడల, మీ ప్రార్థన మామూలు కంటె ఎక్కువ సేపు ఉంటుంది. జ్ఞాపకము వచ్చును, అదేవిధంగా కృతజ్ఞత వచ్చును.

మీ దినచర్య పుస్తకములో మీరు వ్రాసినప్పుడు, అదే

చేయటానికి మీరు ప్రయత్నించవచ్చు. కాలము ఆరంభము నుండి దానితో పరిశుద్ధాత్మ జనులకు సహాయపడింది. “ఒక జ్ఞాపకార్ధ గ్రంథము ఉంచబడింది, దానిలో ఆదాము యొక్క భాషలో వ్రాయబడింది, ఏలయనగా ప్రేరేపణగల ఆత్మ ద్వారా వ్రాయుటకు దేవునిచేత పిలవబడిన అనేకులకు అది ఇవ్వబడింది” (మోషే 6:5) అని మోషే గ్రంథము చెప్పుందని మీరు జ్ఞాపకముచేసుకుంటారు.

ప్రేరేపించబడిన వ్రాత యొక్క ప్రక్రియను అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ (1895–1985) వర్ణించారు: “జ్ఞాపకార్ధ గ్రంథమును ఉంచువారు బహుశా ప్రభువును వారి అనుదిన జీవితాలలో గుర్తుంచుకుంటారు. దినచర్య పుస్తకములు మన దీవెనలు లెక్కించుటకు మరియు మన సంతతికి ఆ దీవెనల జాబితాను వదులుటకు ఒక విధానమై యున్నవి.”[2]

మీరు వ్రాయుట ప్రారంభించినప్పుడు, మిమ్మల్ని మీరు ప్రశ్నించుకొనవచ్చు, “ఈ రోజు దేవుడు నన్ను మరియు నేను ప్రేమించువారిని ఎలా దీవించారు?” తగినంత తరచుగా మరియు విశ్వాసముతో మీరు దానిని చేసిన యెడల, మీకై మీరు దీవెనలు గుర్తుంచుకొనుటను మీరు కనుగొంటారు. కొన్నిసార్లు దినములో మీరు గుర్తించుటకు విఫలమైన వరములు మీ మనస్సుకు తేబడతాయి కాని అవి మీ జీవితములో దేవుని హస్తము యొక్క స్పర్శ అని తరువాత తెలుసుకుంటారు.

వారి యొద్దకు ఇంటికి మార్గమును తెరచుటకు మన పరలోక తండ్రి మరియు మన రక్షకుడు చేసిన దానిని మరియు చేయుచున్న దానిని గుర్తించి, గుర్తుంచుకొని, మరియు కృతజ్ఞతలను తెలుపుటకు విశ్వాసమందు మనము నిరంతర ప్రయత్నమును చేయవలెనని నేను ప్రార్థన చేయుచున్నాను.

#### వివరణలు

1. Ezra Taft Benson, God, Family, Country: Our Three Great Loyalties (1974), 199.
2. Spencer W. Kimball, “Listen to the Prophets,” Ensign, May 1978, 77.

### ఈ సందేశము నుండి బోధనలు

మన ప్రార్థనలందు పరలోక తండ్రి యొక్క దయను గుర్తుంచుకొనమని తన సందేశములో, అధ్యక్షులు ఐరింగ్ మనల్ని ఆహ్వానిస్తున్నారు. కృతజ్ఞతతో ప్రార్థన చేయుట మన జీవితాలలో దేవుని హస్తమును గుర్తించుటకు ఎలా మనకు సహాయపడుతుందో మీరు బోధించువారితో చర్చించండి. మీరు బోధించువారితో కలిసి మోకరించి ప్రార్థించుటకు మరియు ఎవరైతే ప్రార్థన చేస్తారోఅతనికి లేదా ఆమెకు కృతజ్ఞతలను మాత్రమే తెలుపవలెనని సూచించుటకు ఆలోచించుము.

అధ్యక్షులు ఐరింగ్ తెలియజేసిన వచనములకు అదనముగా ఈ వచనములను చదువుట ద్వారా కృతజ్ఞత యొక్క ప్రాముఖ్యతను కూడ మీరు అధ్యయనము చేయవచ్చును: కీర్తన 100; మోషైయ 2:19–22; ఆల్మా 26:8; 34:38; సిద్ధాంతము మరియు నిబంధనలు 59:21; 78:19; 136:28.

## యువత

### జాబితా చేయుము

“దినచర్య పుస్తకములు మన దీవెనలు లెక్కించుటకు మరియు మన సంతతికి ఆ దీవెనల జాబితాను వదులుటకు ఒక విధానమై యున్నవి” అని చెప్పుచూ అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్‌ను (1895–1985) అధ్యక్షులు ఐరింగ్ ఉదహరించారు. 2012 అక్టోబరు సర్వసభ్య సమావేశములో, అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ దినచర్య పుసక్తము గురించి తన సాక్ష్యమును ఇచ్చారు. ఆయన తన జీవితము నుండి కొన్ని అనుభవాలను పంచుకొన్నారు, “ఇన్ని సంవత్సరాలుగా ఉంచబడిన నా దినచర్య పుస్తకము, బహుశా మరొక విధంగా నేను వివరించలేని కొన్ని ప్రత్యేకమైన వాటిని అందించటానికి సహాయపడింది.” ఆయన సలహా ఇచ్చారు, “మీ జీవితము యొక్క జాబితాను తీసుకొనుము మరియు మీరు పొందిన, పెద్ద మరియు చిన్న దీవెనల కొరకు ప్రత్యేకంగా వెదకుము” (“Consider the Blessings,” *Liahona* and *Ensign,* Nov. 2012, 86). ఈ ప్రవక్త యొక్క సలహాను అనుసరించుటకు పని చేయుము మరియు మీ దినచర్య పుస్తకములో వ్రాయుటకు లక్ష్యముంచుము.

## పిల్లలు

# ధన్యవాదములు చెప్పుటకు అనేక విధానములు

*"దినము ముగింపులో సమస్త ప్రపంచమంతటా,*
*పరలోక తండ్రి యొక్క పిల్లలు మోకరించి ప్రార్థన చేస్తారు,*
*ప్రతిఒక్కరు తన స్వంత ప్రత్యేక విధానములో ధన్యవాదాలు చెప్పుచున్నారు."*

**"ప్రపంచమంతటా పిల్లలు," పిల్లల పాటల పుస్తకము,** 16.

ఈ భాషలు మాట్లాడబడే వేర్వేరు దేశాలను గుర్తించుటకు ఒక పటము ఉపయోగించుము. ఈ భాషలలో కొన్ని ఒక దేశము కంటె ఎక్కువ దేశాలలో మాట్లాడబడతాయి.

1. గ్రేషియస్ (స్పానిష్)
2. మాలో (టోంగాన్)
3. థాంక్యూ (ఆంగ్లము)
4. షుక్రియా (హిందీ)
5. స్పాసిబా (రష్యను)
6. అరిగాటో (జపనీస్)
7. ఒబ్రిగాడో (పోర్చుగీసు)
8. అసాంటి (స్వాహిలి)
9. మెర్సి (ఫ్రెంచ్)

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. Translation of *First Presidency Message, August 2013* యొక్క అనువాదము, Telugu. 10668 421

దర్శించి బోధించు సందేశము, ఆగష్టు 2013

# సంక్షేమము

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదువండి, మరియు మీరు దర్శించు సహోదరీలతో తగిన విధంగా దీనిని చర్చించండి. మీ సహోదరీలను బలపరచుటలో సహాయపడేందుకు మరియు ఉపశమన సమాజమును మీ స్వంత జీవితంలో క్రియాశీలకంగా చేసేందుకు ప్రశ్నలను ఉపయోగించుము. అధిక సమాచారము కొరకు **reliefsociety.lds.org** వెళ్ళండి.*

**విశ్వాసము, కుటుంబము, ఉపశమనము**

సంఘ సంక్షేమము యొక్క ఉద్దేశములు సభ్యులు స్వశక్తినే నమ్ముకొనువారిగా అగుటకు, పేదవారు మరియు అవసరతలో ఉన్న వారి కొరకు శ్రద్ధ తీసుకొనుటకు, మరియు సేవ చేయుటకు సహాయపడుట. సంక్షేమము ఉపశమన సమాజ కార్యమునకు ప్రధానమైనది. ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులైన అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్, బోధించారు:

"(ప్రభువు) కాలము ఆరంభము నుండి తన శిష్యులు సహాయపడుటకు మార్గములను ఏర్పాటు చేసారు. ఇతరులకు సేవ చేయుటలో ఆయనతో చేరుటకు ఆయన తన బిడ్డలు, వారి సమయము, వారికి కలిగినది, మరియు తమను తాము సమర్పించుటకు ఆహ్వానించారు.

"అవసరతలో ఉన్న వారిని పైకెత్తుటకు ఆయన కార్యములో పాల్గొనుటకు ఆయన మనల్ని ఆహ్వానించారు మరియు ఆజ్ఞాపించారు. దానిని చేయుటకు మనము బాప్తీస్మపు నీళ్ళలో మరియు దేవుని యొక్క పరిశుద్ధ దేవాలయములలో ఒక నిబంధన చేస్తాము. మనము ఆదివారము సంస్కారము తీసుకొన్నప్పుడు నిబంధనను క్రొత్తదిగా చేస్తాము."[1]

బిషప్పు లేక బ్రాంచి అధ్యక్షుని నడిపింపు క్రింద, స్థానిక నాయకులు ఆత్మీయ మరియు భౌతిక సంక్షేమముతో సహాయపడతారు. సేవ చేయుటకు అవకాశములు తరచుగా దర్శించు బోధకులతో ఆరంభమవుతాయి వారు తాము దర్శించు ప్రతీ సహోదరి యొక్క అవసరాలకు ఎలా స్పందించాలో తెలుసుకొనుటకు ప్రేరేపణను వెదకుతారు.

**లేఖనముల నుండి**

లూకా10:25–37; యాకోబు 1:27; మోషైయ 4:26; 18:8–11; సిద్ధాంతము మరియు నిబంధనలు 104:18

**మన చరిత్ర నుండి**

1842, జూన్ 9న, ప్రవక్త జోసెఫ్ స్మిత్ ఉపశమన సమాజ సహోదరీలను "పేదవారికి ఉపశమనము కలిగించుటకు" మరియు "ఆత్మలను రక్షించుటకు,"[2] ఆజ్ఞాపించారు. ఈ లక్ష్యములు ఇంకను ఉపశమన సమాజము యొక్క క్రేంద్రముగా ఉన్నవి మరియు మన ప్రతిజ్ఞ, "దాతృత్వము ఎన్నటికీ విఫలము కాదు" (1 కొరింథీయులకు 13:8) లో వ్యక్తపరచబడినవి.

మన ఐదవ ఉపశమన సమాజ ప్రధాన అధ్యక్షురాలు, ఎమిలైన్ బి. వెల్స్, మరియు ఆమె సలహాదారిణిలు మన మూలాధార సూత్రముల జ్ఞాపకార్థముగా 1913 లో ఈ ప్రతిజ్ఞను ప్రవేశపెట్టారు: "ప్రణాళికను ఆయన బయల్పరచినప్పుడు, ప్రవక్త జోసెఫ్ స్మిత్ యొక్క ప్రేరేపించబడిన బోధనలను శీఘ్రముగా పట్టుకొనియుండుట . . . మన ఉద్దేశమని మేము ప్రకటిస్తున్నాము దాని ద్వారా రోగులకు పరిచర్య చేయుటకు, అవసరతలో ఉన్నవారికి సహాయపడుట, వృద్ధులకు ఆదరణ కలిగించుట, జాగ్రత్త లేనివారిని హెచ్చరించుట, మరియు అనాథలకు చేయూత నిచ్చు ఉద్దేశము కొరకు అనువైన సంస్థలుగా సమూహమగుటకు యాజకత్వ పిలుపు ద్వారా స్త్రీలు అధికారమివ్వబడుచున్నారు."[3]

సహోదరీలు దాతృత్వము, క్రీస్తు యొక్క శుద్ధమైన ప్రేమను (మొరోనై 7:46–47 చూడుము) వారి పొరుగువారికి ఇచ్చినప్పుడు నేడు ఉపశమన సమాజము ప్రపంచవ్యాప్త సామీప్యతను కలిగియున్నది.

**వివరణలు**

1. Henry B. Eyring, "Opportunities to Do Good," *Liahona* and *Ensign,* May 2011, 22.
2. నా రాజ్యములోని కుమార్తెలు: ఉపశమన సమాజము యొక్క చరిత్ర మరియు కార్యము (2011), 63 లో జోసెఫ్ స్మిత్.
3. నా రాజ్యములోని కుమార్తెలు, 63.

## నేను ఏమి చేయగలను?

1. నన్ను, నా కుటుంబాన్ని ఆత్మీయంగా మరియు లౌకికముగా సంరక్షించుటకు నేనెవిధంగా సిద్ధపడుచున్నాను?
2. నేను కావలికాయు సహోదరీల అవసరతలను తీర్చుటకు నేను సహాయపడినప్పుడు రక్షకుని మాదిరిని నేను ఎలా అనుసరించగలను?

© 2013 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/12. అనువాద ఆమోదము: 6/12. Visiting Teaching Message, August 2013 యొక్క అనువాదము, Telugu. 10668 421